విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల
శుక్రవారం 05 ఏప్రిల్ 2024 8 పేజీలు

రాజకీయ వలయంలో
పింఛనర్ల విలవిల

- రాజకీయ లబ్ధికోసం వైకాపా, టీడీపీ ఆరాటం
- ఇబ్బంది పడుతున్న వృద్ధులు
- సచివాలయం వద్ద పడిగాపులు
- ఎండ తీవ్రతకు సొమ్మసిల్లి పడిపోయిన మరికొందరు
- ఓట్ల దాహానికి వృద్ధులతో చెలగాటమా... అంటున్న వామపక్షాలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఎన్నికల సమయంలో వృద్ధులు, రాజకీయ చక్రంలో విలవిల లాడుతున్నారు. మంచంపై నుంచి లేచి లేవలేని వారి దగ్గర నుంచి ఒంటరిగా ఉంటూ బయటకు రాలేని వారు ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు అనేక మంది ముసలి పండులు పింఛన్ కోసం ఆప సోపాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పింఛన్ కోసం వృద్ధులను ఇబ్బందులకు గురిచేసింది తెలుగుదేశం పార్టీ నేతలే అంటూ వైకాపా వారు వైకాపా చేతకాని తనమే అంటూ టీడీపీ వారు ఒకరిపై ఒకరు విమర్శించుకుంటూ నిందలు మోపుతూ ముసలోల్లపై ఓట్ల రాజకీయం చేస్తున్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార దాహానికి జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, పింఛన్ దారులు సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజకీయ నాయకులే కాకుండా సూర్యుడి ప్రతాపం కూడా దీనికి తోడు కావడంతో ఎండ తీవ్రతకు తట్టుకోలేక పింఛన్ డబ్బుల కోసం ఎదురు చూడలేక సచివాలయాల వద్ద పడిగాపులు కాస్తూ వృద్ధులు రెండవ రోజు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతినెల వలంటీర్ల ద్వారా ఇంటికే పింఛన్లు తెచ్చి ఇస్తుంటే టీడీపీ, జనసేన, బీజేపి కూటమి కక్ష్య కట్టి వలంటీర్లను విధుల నుంచి లేకుండా చేసిందని, దీంతో ఈసారి ఇంటివద్దకు పింఛన్లు ఇవ్వలేకపోయామని అధికారపార్టీ నేతలు వెల్లడిస్తున్నారు. వలంటీర్లు వృద్ధులకు 1వ తేది తెల్లవారకముందే ఇంటికి తీసుకొచ్చి డబ్బులు ఇస్తుంటే టీడీపీ నేతలు చూడలేక వృద్ధులపై కక్ష్యకట్టి వలంటీర్ల సేవలను ఎన్నికల కమిషన్ చేతు, కోర్టుల చేత అడ్డుకున్నారని విమర్శలు చేస్తున్నారు. అయితే ఇదంతా ఓట్ల దాహం కోసం ఖజానాలో డబ్బులు లేకుండా చేసి మొదటిరోజు డబ్బులు బ్యాంకు నుంచి డ్రా చేసేందుకే వీలు లేకుండా చేసి రెండవరోజు కావాలనే వృద్ధులను సచివాలయాల వద్దకు బలవంతంగా తీసుకొచ్చి పింఛన్లు ఇస్తూ వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని దీనికి కారణం టీడీపే అంటూ విస్తృత ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ది వైకాపా పొందాలని చూస్తుందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నేతలు ఎక్కడికక్కడ జిల్లా కలెక్టర్, జిల్లా, మండలస్థాయి అధికారులకు కలిసి విన్నవించినా అధికారులు పరిగణలోకి తీసుకోలేదు. తీరా సచివాలయాల వద్ద ఇస్తున్నారు. 2019 ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి తన బాబాయిని గొడ్డలితో చంపించి తద్వారా మిగతా 2 లో ...

దర్శిలో 'లక్ష్మి'కి ఘన స్వాగతం

- వేలాదికి తరలివచ్చిన టీడీపీ శ్రేణులు
- హారతులు పట్టి పూలవర్షం కురిపించిన నేతలు
- దేవాలయాల్లో ప్రత్యేక పూజలు
- ఆశీర్వదించండి దర్శిని అభివృద్ధివైపు నడిపిస్తా
- సేవకురాలుగా పనిచేస్తా
- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

2లో

- విశాలాంధ్ర-దర్శి :

జిల్లా ఎస్పీగా గరుడ్ సుమిత్ సునీల్

6లో

వైసీపీకి మాజీ ఎమ్మెల్యే ఆమంచి రాజీనామా

కాంగ్రెస్ నుంచి పోటీ చేసే ఆలోచన

విశాలాంధ్ర - వేటపాలెం : చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ గురువారం వైఎస్సార్సీపీకి రాజీనామా చేశాడు. తొమ్మిదో తేదీన కార్యకర్తల సమక్షంలో తన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన తన రాజీనామా లేఖలో తెలిపారు. చీరాల వైయస్సార్సీపి టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నించి బంగపడటంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది. చీరాల టీడీపీ టికెట్ కోసం కూడా తీవ్ర ప్రయత్నాలు జరిగాయని టికెట్ నాకే దక్కుతుంది నాకు సపోర్ట్ చేయమని నాతో మాట్లాడదని ఆయన సోదరుడు ఆమంచి శ్రీనివాస్‌రావు బహిరంగంగానే చెప్పడంతో టీడీపీ టికెట్ కూడా ఆశించి భంగపడ్డారు. చివరికి తన సొంత గూడు అయిన కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. కాగా అధికార, ప్రతిపక్ష పార్టీల టికెట్ల కేటాయింపు పర్వం అయినప్పటినుండి తమ కార్యకర్తలతో ప్రతిరోజు చీరాల నియోజకవర్గంలో పర్యటిస్తూ తమ కార్యకర్తలతో మంతనాలు జరుపుతూ ఉన్నారు. గురువారం మధ్యాహ్నం మంతనాలు జరిపిన ఆయన చివరకు వైసీపీకి,వైసీపీ సభ్యత్వానికి రాజీనామా లేఖను అధిష్టానానికి పంపించారు. 2019ఎన్నికలలో ఓటమి తరువాత వైఎస్సార్సీపీలో స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి వైఎస్సార్సీపీలోకి రావడంతో ఇద్దరిమధ్య భగ్గుమన్న విభేదాలు ఒకనోక స్థాయిలో తారాస్థాయికి చేరాయి. చీరాల వైసీపీ టికెట్ ఆశించిన కృష్ణమోహన్ భంగపడి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీనిని బట్టి చూస్తే వచ్చే ఎన్నికల్లో చీరాల నియోజకవర్గంలో మూడు ముక్కలాట జరుగుతుందని స్పష్టంగా తెలుస్తోంది.

మాటల యుద్ధం

- సోషల్ మీడియా వేదికగా వైసీపీ, టీడీపీ దుర్భాషలు
- ఎన్నికల ప్రచారంలో కార్యకర్తలు హడావుడి
- రోడ్లపై జెండాలు నినాదాలతో అలజడి
- దృష్టి సారించకుంటే ప్రత్యక్ష గొడవలే

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : జిల్లాలో ఎన్నికల ప్రచారం వేడెక్కుతుంది. వైసీపీ,టీడీపీ అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు ప్రచారంలో విద్వేషాలకు పాల్పడుతూ రెచ్చగొట్టేలా ఇతర పార్టీలను కించపరిచేలా మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల బాపట్ల అంబేద్కర్ సర్కిల్ టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతుండగా ఉపయోగపడు జగన్‌కు ఓటు వేయాలని సుమారు అరగంట పాటు సభకు వచ్చిన టీడీపీ శ్రేణులను కార్యకర్తలను బొకాయించి మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు టీడీపీ కార్యకర్త అడ్డుగా వెళ్లి వైసీపీ జెండాతో నినాదాలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్ట్ టిడిపి వైసిపి కార్యకర్తలు మధ్య మాటలు యుద్ధానికి తెరలేపింది. దీంతో ఫేస్బుక్ వాట్సప్ సామాజిక మాధ్యమాల్లో అసభ్య పదజాలాలతో దూషణలకు దిగుతున్నారు. మరోవైపు టీడీపీ కొంతమంది కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో ఘాటుగా స్పందిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. సామాజిక మాధ్యమాల్లో పరిధి దాటి చేసుకుంటున్న సవాళ్లు వ్యాఖ్యలు తారస్థాయికి చేరుకొని కారు మాత్రం అంతా బానే ఉంది బహిరంగంగా దాడులకు సైతం పాల్పడే అవకాశం ఉంది. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నివారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

సామాజిక మాధ్యమాల్లో పోటాపోటీ

వివిధ పార్టీలు అభ్యర్థులను ప్రకటించడంతో వారంతా ప్రచారంపై దృష్టి సారించారు. అన్ని రకాల ప్రచార మాధ్యమాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ఆయా పార్టీల అభ్యర్థులు భావిస్తున్నారు. ఇందు కోసం వారికి అనుకూలంగా ఉన్న యువత, ఇతర విభాగాలను చైతన్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్య కర్తలు చరవాణి, సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటున్నారు. తమ అభ్యర్థులు, నాయకులకు అనుకూలించే సన్నివేశాలను వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, టెలీగ్రామ్‌లో పోస్టు చేస్తున్నారు. ఇందులో కొన్ని క్షణాల్లో అందరికీ చేరి వైరల్‌గా మారుతున్నాయి. జిల్లాలో సమస్యాత్మక గ్రామాల్లో శాంతి భద్రతల పర్యవేక్షణతో పాటు సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అభ్యంతకర ప్రచారాన్ని నిలువరించడానికి డేగకన్నుతో పర్యవేక్షించనున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఎన్నికల నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపైన ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యర్థులను విమర్శించడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అభ్యంతకర పోస్టులు, మార్ఫింగ్ వీడియోలు తదితర అంశాలు వివాదస్పదంగా మారుతున్నాయి. ఈ క్రమంలో మిగతా 2 లో ...

భారీ కాన్వాయ్‌తో గొట్టిపాటి లక్ష్మీ ర్యాలీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ భారీ కాన్వాయ్‌తో దర్శి నియోజకవర్గంలోకి అడుగుపెట్టనుండగా టిడిపి కార్యకర్తలు అడుగడుగునా స్వాగతం పలికారు. ముందుగా ముండ్లమూరు మండలంలోని శంకరాపురం గ్రామం వద్ద ఆమెకు టిడిపి కార్యకర్తలు అభిమానులు పూలమాలతో ఘన స్వాగతం పలికారు.గ్రామంలోని చర్చిలో గొట్టిపాటి లక్ష్మీ కి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి దీవించారు. అనంతరం ప్రచార రథం పై విక్టరీ సింబల్ చూపిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ప్రచార రథం పై తెలుగుదేశం యువ నాయకుడు మాగుంట రాఘవరెడ్డి, కదియాల లలిత సాగర్ లు ప్రచారథంపై అభివాదం చేస్తూ ఉన్నారు. వేంపాడు, ముండ్లమూరు, పసుపు గళ్ళు, ఉల్లగల్లు, రెడ్డి నగర్, పులిపాడు గ్రామాల ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆమెకు స్వాగతం పలికారు. పలువురు కార్యకర్తలు తమ ద్విచక్ర వాహనాలపై దర్శికి తరలి వెళ్లారు.

ప్రైవేటు కార్యక్రమాల్లో 'దామచర్ల'

విశాలాంధ్ర-ఒంగోలు : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు గురువారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా ఉదయం ఒంగోలు నగరంలోని సాయి ఫంక్షన్ హాల్ నందు కంచర్ల వినోద్ కుమార్ కుమారుని వివాహ కార్యక్రమంలో, ఒంగోలు మండలం దేవరంపాడు గ్రామం నందు శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో, కొత్తపట్నం మండలం గమళ్ళపాలెం గ్రామం నందు గమ్మిడి దేవతల గ్రామ ప్రతిష్ట కార్యక్రమంలో, కొత్తపట్నం మండలం వజ్జిరెడ్డిపాలెం గ్రామం నందు గునిమిని నాగేంద్రబాబు గృహప్రవేశ కార్యక్రమంలో,కొత్తపట్నం మండలం వజ్జిరెడ్డిపాలెం గ్రామం నందు గునిమిని జాలిరెడ్డి గారి కుమార్తె వివాహ కార్యక్రమంలో, టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెం గ్రామం నందు డోలా సుబ్బమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పింఛనర్ల విలవిల

(మొదటిపేజీ తరువాయి)

ఆ హత్యను ప్రతిపక్షాలపై వేసి రాజకీయ లబ్ధి పొంది అధికారంలోకి వచ్చారని, మరోసారి వృద్ధులు, వికలాంగులను అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి పొందాలని జగన్మోహన్‌రెడ్డి చూస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తం మీద జిల్లాలో రెండవరోజు కూడా వృద్ధులు పింఛన్ కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పింఛన్ కోసం లబ్ధిదారులు సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గురువారం జిల్లాలో ఎండ తీవ్రత కూడా అధికంగా ఉంది. 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు జిల్లాలో నమోదయ్యాయి. ఎండ దెబ్బకు ఎక్కడికక్కడ వృద్ధులు తల్లడిల్లి క్రిందపడ్డారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల లబ్ధి కోసం వృద్ధులతో రాజకీయం చేస్తుందని ఇది ఏమాత్రం సరైన పద్ధతి కాదని వామపక్ష నేతలు అంటున్నారు. వీరి అధికార దాహం కోసం ప్రజల జీవితాలతో చెల గాటం ఆడుతున్నారని ప్రజలు దీనిని గమనించాలని కోరుతున్నారు.

దర్శిలో 'లక్ష్మీ'కి ఘన స్వాగతం

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మికి దర్శిలో ఘన స్వాగతం లభించింది. దర్శి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున గొట్టిపాటి లక్ష్మిని చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయం విదితమే. తొలిసారిగా దర్శి నియోజకవర్గంలో అడుగుపెడుతున్న గొట్టిపాటి లక్ష్మికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆమె రాకను పురస్కరించుకొని నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శంకరాపురం నుంచి గొట్టిపాటి లక్ష్మి ర్యాలీ దర్శి గడియార స్తంభం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్గ మధ్యలో టీడీపీ మహిళలు ఆమెకు తిలకం దిద్ది హారతులు పట్టారు. ఎక్కడికక్కడ ర్యాలీలో పూలవర్షం కురిపించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సైతం ర్యాలీలో పాల్గొన్నారు. ఒకసారి ఆశీర్వదించండి మీకు సేవకురాలుగా పనిచేస్తా. దర్శి అభివృద్ధి రూపు రేఖలు మారుస్తానంటూ గొట్టిపాటి లక్ష్మి తొలిసారి ప్రసంగించింది. ముందుగా కోటప్పకొండ త్రికోటీశ్వరా స్వామి, సింగరకొండప్రసాద్ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొల్లాపూర్ మండలం శంకరాపురం వద్ద స్వాగత ర్యాలీని ప్రారంభించి అడుగడున ప్రజానీరాజనలతో ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు మా గుంట రాఘవరెడ్డి దర్శి శాసనసభ్యులు గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్లను గజమాలతో సత్కరించారు. శంకరాపురం నుండి దర్శి వరకు సాగిన ర్యాలీలో అడుగడుగునా ప్రజల స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. మండు ఎండా ని సైతం లెక్క చేయకుండా లెక్కచేయకుండా ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక గడియార స్తంభం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నేతలు పాల్గొన్నారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ అరవింద బాబు పాల్గొన్నారు. దర్శి నియోజకవర్గంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రజలకు హామీ ఇచ్చారు. 40 సంవత్సరాల నుండి మా కుటుంబం ప్రజా సేవకే అంకిత మైందని మా తాత గొట్టిపాటి హనుమంతారావు, నా తండ్రి గొట్టిపాటి నరసయ్య, బాబాయ్ గొట్టిపాటి నరసయ్యలు దర్శి నియోజకవర్గంతో అనుబంధం ఉందని ఆదరించి ఒక్క అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మగుంట శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం ఇంచార్జ్‌లు క్లస్టర్ ఇన్చార్జిలు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి :

వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదని,పింఛన్లు ఇవ్వడం చేతకాక జగన్‌రెడ్డి శవరాజకీయాలు చేస్తున్నారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.కొరిశపాడు మండలం మేదరమెట్లలో గురువారం ఎమ్మెల్యే రవికుమార్ 6వ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే13న జరుగు ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవ్వాతాతల పింఛన్ సొమ్ము కమీషన్ల కోసం కాంట్రాక్టర్లకు దోచిపెట్టి పింఛన్లు ఇవ్వడం చేతకాక జగన్‌రెడ్డి శవరాజకీయాలు చేస్తున్నారని ,వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదని, రాజకీయాలు చేసే వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకమని ఎమ్మెల్యే రవికుమార్ మండిపడ్డారు.

ఓటేద్దాం ప్రజాస్వామ్య సౌధాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మనమందరం ఓటేద్దాం ప్రజాస్వామ్య సౌధాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆదేశాల మేరకు పట్టణంలోని తాసిల్దార్ ఆఫీస్ వద్ద ఎస్వీఈఈపి ఆధ్వర్యంలో ఓటు హక్కు అవగాహన సెల్ఫీ బూత్‌ను రిటర్నింగ్ ఆఫీసర్, జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ ప్రారంభించారు. మే 13న జరగబోతున్న పార్లమెంట్, శాసనసభ సార్వత్రిక ఎన్నికలలో ప్రజలందరూ స్వేచ్ఛగా తమ యొక్క ఓటును వినియోగించు కోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఎవరైనా ఓటు నమోదు చేసుకోని యెడల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పై అవగాహన కల్పించడమే ఎస్వీఈఈపి యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. తహసీల్దార్ ఎం. శ్రావణ్ కుమార్, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, పిట్టలవానిపాలెం మండలం తహసీల్దార్ కే.స్వర్ణ, కర్లపాలెం మండలం తాసిల్దార్ నిర్మలానంద బాబా, బాపట్ల డిప్యూటీ తహసీల్దార్ కే.శ్రీదేవి,డిప్యూటీ తాసిల్దార్ షాలీమా తదితరులు పాల్గొన్నారు.

మాటల యుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా వీటి పర్యవేక్షణ ఐకు మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీ నిత్యం సామాజిక మధ్యమాలను పర్యవేక్షిస్తూ నిబంధనలను అతిక్రమించి పోస్టులు పెట్టే వారిపై చర్యలు చేపట్టనుంది.

కమిటీ సభ్యులు నియామకం

జిల్లా స్థాయి మీడియా మానిటరింగ్ కమిటీలో కలెక్టరు.అదనపు కలెక్టరు, పోలీస్ అధికారులు, సామాజిక మాధ్య మాల నిపుణుడు,సీనియరు సిటిజన్,జిల్లా పౌరసంబంధాల అధికారి సభ్యులుగా ఉన్నారు.వీరంతా నిరంతరం సామాజిక మాధ్యమాలను గమనించడంతో పాటు,అందిన పిర్యాదులను పరిశీలిస్తారు.దినపత్రికలను సైతం ఈ కమిటీ పరిశీలిస్తుంది.అభ్యంతకర,అనుచిత పోస్టులు పెట్టినా,వీడియోలు విడుదల చేసినా బాధ్యులను గుర్తించి నోటీసులు జారీ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

గ్రూపు అడ్మిన్‌దే పూర్తి బాధ్యత

ప్రతి పోస్టింగుకు బాధ్యత తీసుకోవాలి.గ్రూపులో నమోదయ్యే ప్రతి సభ్యుడి పేరు,చిరునామా తదితర విషయాలు అడ్మిన్‌కు తప్పక తెలిసి ఉండాలి.సభ్యులను గ్రూపులో చేర్చుకునే సమయంలో వారి అనుమతి తప్ప నిసరిగా తీసుకోవాలి. అభ్యంతకర తప్పుడు వార్తల సమాచారం, పోస్టింగు వదంతులపై స్థానిక పోలీసులకు వెంటనే తెలియజేయాలి.నిబంధనలు అతిక్రమించి పోస్టులు పెట్టే సభ్యులను వెంటనే తొలగించాలి. ఇలా చేయని పక్షంలో అడ్మిన్నే బాధ్యుడిగా చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటారు.ఒక వేళ అడ్మినే వివాదస్పద, అభ్యంతర, కుల,మత,రాజకీయ, వర్గాలను రెచ్చగొట్టే విధంగా పోస్టింగ్లు పెడితే కఠిన చర్యలు తప్పవు.

నేరం రుజువైతే జైలు శిక్ష

విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు.అనుచితమైన మార్ఫింగ్ చిత్రాలు, తప్పుడు తప్పుడు సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టు చేస్తే పోలీసులు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. ఐపీసీ 153 ఏ తో పాటు ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఈ చట్టం కింద నేరం నిరూపణ అయితే మూడేళ్ల జైలు శిక్ష లేదా జరిమానా లేద రెండూ విధించే అవకాశం ఉంది. ఇలాంటి పోస్టులు పెట్టేవారిని గ్రూపుల నుంచి తొలగించా అని అడ్మిన్లకు అధికారులు సూచిస్తున్నారు.

వేసవి తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : వేసవి తీవ్రత దృష్ట్యా వడదెబ్బ, మంచినీటి కొరతతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఎండల దృష్ట్యా మనుషులకు గానీ, పశువులకు గానీ ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా చూడాలన్నారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారికి, గర్భిణులు, బాలింతలు, వృద్ధులకు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని డి.ఎం.హెచ్.ఓ. రాజ్యలక్ష్మిని కలెక్టర్ ఆదేశించారు. ఈ దిశగా ఆశాలు, ఏ.ఎన్.ఎం.లతో ఇంటింటికి వెళ్లి వివరించేలా ప్రత్యేక కరపత్రాలను రూపొందించాలని చెప్పారు. ఐ.సి.డి.ఎస్. సిబ్బందితోనూ సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. పశువుల దాహం తీర్చేలా నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక అధికారిణి బేబీరాణిని కలెక్టర్ ఆదేశించారు. ఈ దిశగా అవసరమైన నీటి కోసం ప్రభుత్వానికి లేఖ వ్రాయాలని చెప్పారు. నాగార్జున సాగర్ నుండి వచ్చే నీటితో జాగ్రత్తగా చెరువులు నింపేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి నీటి చోరీ జరుగకుండా ఆర్.డబ్ల్యు.ఎస్. పోలీసు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. నిర్దేశించిన కోటా ప్రకారం మంచి నీటిని కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారో లేదో సమగ్రంగా పర్యవేక్షించాలని ఆర్.డి.ఓలకు, సబ్-కలెక్టరుకు చెప్పారు. డి.ఆర్.డి.ఏ., మెప్మా, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. ఎస్.హెచ్.జి మహిళలతో ఈ చలివేంద్రాలు నిర్వహించాలని ఆయన చెప్పారు. ఉపాధి పనులలో కూలీలకు తగిన మంచినీరు, 'ఓ.ఆర్.ఎస్., పని ప్రదేశాలలో నీడ ఉండేలా ఏర్పాట్లపై మరింత దృష్టి పెట్టాలని డ్వామా పి.డి. అర్జునరావును కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్-కలెక్టర్ రాహుల్ మీనా, ఒంగోలు ఆర్.డి. ఓ, సుబ్బారెడ్డి, కనిగిరి ఆర్.డి.ఓ. జాన్ ఇర్విన్, ఆర్.డబ్ల్యు. ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ పాల్గొన్నారు.

దివ్యాంగులకు వృద్ధులకు ఇంటి వద్దనే పెన్షన్ ఇవ్వాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికల సమయంలో దివ్యాంగులకు వృద్ధులకు ఇంటి వద్దనే పెన్షన్ ఇవ్వాలని మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్‌బాబు కోరారు. ఈ మేరకు గురువారం జాయింట్ కలెక్టర్ శ్రీధర్ దృష్టికి సమస్యను లిఖిత పూర్వకంగా వివరించారు. రోజన్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అనారోగ్యంతో లేవలేని స్థితిలో ఉన్న వారిని,దివ్యాంగులను, వృద్ధులను సచివాలయాల వద్దకే పిలిపించి గంటల గంటలు కాలయాపన చేస్తు ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పట్టణంలోని 13,16,18,17,20 సచివాలయాలలో పరిస్థితి దారుణంగా తయారైందన్నారు.వృద్ధులకు సరైన సమాచారం లేకపోవడంతో ఉదయం 7 గంటల నుంచి సచివాలయం ముందు పడిగాపులు కాస్తున్నారన్నారు. బుధవారం కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో జరిగిన వైసీపీ ప్రచార సభలో తెలుగుదేశం ప్రభుత్వం వలనే ఈ పెన్షన్ పంపిణీ ఆలస్యం,అలజడి జరిగిందని అదే వైసీపీ ప్రభుత్వం వస్తే ఈ సమస్య ఉండదని ప్రచారం చేసు కుంటున్నారన్నారు. సమస్యని వాళ్లే సృష్టించి మరలా పరిష్కరిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు మంచాల ఆనంద్ ఉన్నారు.

అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యనమదల గ్రామంలో బస్టాండ్ వద్ద వెలసియున్న అభయాంజనేయ స్వామి వారికి అర్చకులు నారాయణ శ్రీనివాసచార్యుల ప్రత్యేక పూజ కార్యక్రమాలు విగ్రహ ప్రతిష్ట జరిగి 15 రోజులు పూర్తి చేసుకుని,16వ రోజు పండుగను కన్నుల పండుగ జరిపించారు.అభయాంజనేయ స్వామి వారికి విశ్వక్సేన,పుణ్యాహం స్వామివారి స్నపన కార్యక్రమం,మూలవరుల విశేష అర్చన తదుపరి విశేష శాంతి హోమం నిర్వహించారు.మహిళా భక్తులు పాలిక పూజ నిర్వహించి అంకురాలను జల నిమజ్జనం చేశారు.అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దివి మురళీకృష్ణ ప్రసాద్, నారాయణ వెంకట సందీప్ దీక్షితులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీ

విశాలాంధ్ర - వేమూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించే నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాల్లో ప్రధాన రహదారులు,చెక్ పోస్టులలో వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేస్తున్నారు. డబ్బు,మద్యం అక్రమ సరఫరా కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు.అందులో భాగంగా గురువారం వేమూరు ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు ముమ్మరం చేశారు.చావలి గ్రామంలో బిఎస్ఎఫ్ జవాన్లతో కలిపి వాహనాలను చెక్ చేశారు. ఆయన మాట్లాడుతూ వాహనాల్లో అక్రమంగా డబ్బు గానీ,మద్యం గాని తరలిస్తే ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తమ వెంట తీసుకెళ్లే నగదుకు సంబంధించి పూర్తిస్థాయి ఆధారాలు ఉండాలన్నారు. లేకుంటే ఆ నగదును ప్రభుత్వానికి అప్పగించడం జరుగుతుందని ఎస్సై రాజశేఖర్ తెలియజేశారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని,బావితరాల భవిష్యత్ చంద్రబాబుతోనే ముడిపడి ఉందని టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్,పంతాని మురళీధరరావు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, టీడీపీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఓ.వెంకట్ యాదవ్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ యాదవ్ అన్నారు.గురువారం మండలంలోని నిజాంపట్నం పంచాయతీ శివారులోని గ్రామాల్లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్ర అన్నిరంగాల్లో వెనుకబాటుకు గురయిందన్నారు.టీడీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రభాగంలో ఉంటే,నేడు అధమ స్థితిలో ఉందన్నారు.రాష్ట్రం తిరిగి గాడిన పడాలంటే విజనరీ అనుభవం ఉన్న చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మహిళలు, యువత, రైతులు,అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా చంద్రబాబు ఈ మేనిఫెస్టోనీ రూపొందించారని చెప్పారు. టీడీపీ-జనసేన- బీజేపీ పార్టీల కూటమి ప్రభుత్వంతోనే ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మన భవిష్యత్తు బాగుపడాలన్న వచ్చే 2024 ఎలక్షన్స్ లో రాష్ట్రంలో చంద్రబాబుని రేపల్లెలో అనగాని ని గెలిపించుకుందాం అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొలసాని రాము,టీడీపీ నాయకులు మరక మునలయ్య, నాయుడు గోపి,యేమినేని వెంకటరమణ (బుల్లిబాబు), రబ్బానీ, ఆకాశం వెంకటేశ్వరరావు, కేసన ఎల్లారయ్యా, నల్లపాటి ఎల్లయ్య, టీడీపీ-జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

జీ తెలుగులో టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ సందడి

'ఫ్యామిలీ స్టార్'తో ఉగాది

విశాలాంధ్ర- ఒంగోలు : జీ తెలుగు ఈ ఉగాదికి మరో అదిరి పోయే కార్యక్రమంతో వచ్చేస్తోంది. టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామిలీ స్టార్‌తో ఉగాది ఉమ్మడి కుటుంబం ఈ నెల 7వ తేదీన సాయంత్రం 6 గంటలకు, మీజీ తెలుగులో ప్రసారమవుతుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఇక డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ్ దేవరకొండకోసం ప్రత్యేకంగా చేసిన స్కిట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుందన్నారు. సరదాలతో సంబరంగాసాగే కార్యక్రమంలో విజయ్ తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ ను ప్రదర్శించారు. జీతెలుగు నటీనటులు, ప్రముఖ సినీతారలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో తదనంతరం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రేక్షకులని అలరిస్తున్న సూపర్ జోడి ఈవారం మృణాల్ ఠాకూర్ రాకతో జోడీలు మరింత జోష్ పెంచారు. ఆటలు, పాటలు, అల్లరి, అద్భుత ప్రదర్శనలు, సరదా సంబరాలతో సాగిన ఈ ఉగాది ప్రత్యేక కార్యక్రమాలని మీరూ తప్పక వీక్షించాలన్నారు.

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ యు.శ్రీనివాసులు అన్నారు. కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను గురువారం పట్టణంలోని 7వ వార్డు ఉప్పరపాలెం పరిసర గ్రామాల పరిధిలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో,బాపట్ల డిఎస్పి మురళీకృష్ణ సారథ్యంలో పట్టణ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్య వంతులు చేస్తూ కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించామని పట్టణ సీఐ తెలిపారు.ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే తమ లక్ష్యంగా,ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి,రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అవగాహన కల్పించారు.ప్రజలకి ఎలాంటి అవాంతరాలు,అవాంఛనీయ సంఘటనలు, ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణం కల్పించడమే ధ్యేయంగా పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రజాక్,ట్రాఫిక్ ఎస్సై సుధాకర్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

ఇపి నెం.5/2024 ఇన్ ఓ.ఎస్.389/2014

పఠాన్ ఉస్మాన్ ఖాన్ - డి.హెచ్.ఆర్.

వర్సెస్

కూనపులి రంగారావు, (Died) by Lr's

కూనపులి సావిత్రమ్మ వగైరాలు - జె.డి.ఆర్.టు

ఆర్ 2 : కూనపులి వెంకట కృష్ణవేణమ్మ, భర్త (లేటు) రంగారావు

ఆర్ 5 : కూనపులి సాగరిక, భర్త (లేటు) బాల గంగాధర్

ఆర్ 6 : కూనపులి వశిష్ఠ భరద్వాజ్, తండ్రి (లేటు) బాల గంగాధర్, (మైనర్) కావున అతని తల్లి కూనపులి సాగరిక

అందరూ కలుజువ్వలపాడు గ్రామం, తర్లుపాడు మండలం

పై నెంబరు డి.హెచ్.ఆర్. (లేటు) కూనపులి రంగారావు గారి డెత్ బెనిఫిట్స్‌ను పై దావాలోని ఐ.ఎ.1368/14లో రూ.1,02,700/-ను జప్తు చేయించి వుండి సదరు రంగారావు గారి గార్నిషి నుండి పై ఇ.పి. నెంబరులోనికి జమ చేయించి డిక్రీబాకీలోకి కోర్టుద్వారా పొందుటకు పై ఇ.పి.ని దాఖలు చేసి ఉండగా కోర్టువారు ఆర్డరు 21 రూలు 22 సి.పి.సి. ప్రకారం మీరు హాజరు అగుటకు మీ ఆక్షేపణలను తెలుపుకొనుటకు తేది : 19-04-2024న వాయిదా వేసియున్నారు. కావున మీరు పై కోర్టు ఎదుట మీరు స్వయంగాకాని, వకీలుద్వారా కాని తేది : 19-04-2024 ఉదయం 10.00గంటలకు పై కోర్టు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనని యెడల మీ పరోక్షంనందు విచారించి తీర్మానింపబడునని ఇందుమూలంగా తెలుపడమైనది.

(కోర్టువారి ఉత్తర్వులతో)

సయ్యద్ ఆలీజహీర్, అడ్వకేట్, మార్కాపురం.

చెవిరెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ల ఆత్మీయ సమ్మేళనం గురువారం వెలిగండ్ల మండలం, సీఎస్ పురం మండలాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొన్నారు. కదిరి మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థుల మద్దతుగా విజయానికి కృషి చేస్తానని అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు ఫ్యాన్ గుర్తుమీద ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రీజినల్ కో ఆర్డినేటర్ టీ.జె .సుధాకర్ బాబు, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ ఛైర్మెన్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డి, ఒంగోలు పీడీసీసీ బ్యాంకు ఛైర్మెన్ వైయం ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 మంది టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - మార్టూరు : వైసీపీకి చెందిన 30 కుటుంబాల కాపు నేతలు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో కూటమిలో చేరారు.కాపు నేతలకు ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పాండురంగ స్వామి టెంపుల్ కాపు సోదరులు సకల ఆంజనేయులు, పెంట్యాల బుల్లయ్య, పూజల నాగు,పెంద్యాల సుబ్బరామయ్య, నిసంకి సంజయ్,బందే భార్గవ్,కాసా నాగార్జున, కాకుమాను కిరణ్,తిరుమల శెట్టి వీరాంజనేయులు, పూజల పవన్, ముప్పవరపు నాగేశ్వరరావు,గోపిశెట్టి కోటేశ్వరరావు,రాజినీయుడి ప్రసాద్, ఓబుల శెట్టి సుబ్బారావు,గజ్జల శివ,గజ్జల సాంబ,గజ్జల శివ ఫణీంద్ర, కందుకూరి శివ నారాయణ,కందుకూరి చంద్రశేఖర్,కాశీ విశ్వనాథ్,గుత్తి నాగరాజు,ఒంటరి మల్లయ్య,పెంట్యాల భద్రయ్య,పెంట్యాల కోటయ్యలతో పాటుపలు కుటుంబాలు కూటమిలో చేరారు.ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కూటమి లక్ష్యంగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు తొండపాడు నారాయణ,రజాక్, కామినేని జనార్దన్, తాటి నాగేశ్వరరావు,కమ్మ శివ నాగేశ్వరరావు,ఫరూక్,కన్నెగంటి శ్రీనివాసరావు, కాకోలు వెంకటేశ్వర్లు, షేక్ బుడే, జెట్టి శివ,అశోక్ గొట్టిపాటి వెంకట్రావు, తొట్టెంపూడి భుజంగరావు,కొనకంచి వీర రాఘవయ్య, కామినేని సుబ్బారావు తిమ్మయ్య పాల్గొన్నారు.

కోటయ్య వృద్ధాశ్రమంలో సేవలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా కోటయ్య అనాధ వృద్ధాశ్రమంలో 30 మంది పిల్లలకు అన్నదానం,పండ్లు,నోట్ పుస్తకాలు,పెన్నులు, సబ్బులు, దువ్వెనలు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి లక్ష్మీనారాయణ, మాధురి ప్రసన్న,శ్రీ సాయి వైభవ్,రాము,రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

కార్యకర్తలే వైసీపీకి వెన్నెముక

- జగన్ ఆదేశాలతోనే ఒంగోలు వచ్చాను : చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- బుర్రా వర్గం లేదు.. అందరూ జగనన్న వర్గమే : ఎమ్మెల్యే బుర్రా
- టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అన్ని ఆగిపోతాయి
- వైసీపీ శ్రేణులందరూ దద్దాల నారాయణ యాదవ్‌ని గెలిపించాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : కార్యకర్తలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక ప్రాణం బలమని ఒంగోలు వైఎస్‌ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిగిరి ఎమ్మెల్యే కందుకూరు వైఎస్‌ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అన్నారు. గురువారం మండలంలో ఏర్పాటుచేసిన చెవిరెడ్డి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. చెవిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆదేశాలతోనే తన నియోజకవర్గం చంద్రగిరి వదిలి ఒంగోలు వచ్చానని గత 30 సంవత్సరాలుగా వైయస్సార్ ఫ్యామిలీతో ప్రయాణం చేస్తున్నట్లు వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తనకు వ్యాపారాలు లేవని రియల్ ఎస్టేట్ సంస్థలులేవని ప్రకాశం జిల్లాలోని సొంత నివాసం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. నియోజకవర్గాల అభివృద్ధి అంటే ఏమిటనేది తనకు పూర్తిగా అవగాహన ఉందని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని ఎంపీగా తనను గెలిపిస్తే ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు. మండల ప్రజలందరూ తమకు అండగా నిలిచి ఎమ్మెల్యే అభ్యర్థిగా దంతాల నారాయణ యాదవ్ ఎంపీ అభ్యర్థిగా నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

బుర్రా వర్గం లేదు.. అందరూ జగనన్న వర్గమే

కనిగిరి ఎమ్మెల్యే కందుకూరు వైఎస్‌ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో బుర్రా వర్గం లేదని అందరూ జగనన్న వర్గమేనని జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం అందరం పార్టీ కోసం కష్టపడాలని రానున్న 40 రోజులపాటు అలుపెరగని పోరాటం చేసి త్వరలో జరగనున్న ఎన్నికలలో మరలా జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. నా మీద అభిమానం ఉంటే కనిగిరి నియోజకవర్గం లోని పార్టీ కోసం పని చేయాలని నాయకులు కార్యకర్తలు విభేదాలు వీడి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సౌమ్యుడు ప్రజలందరితో స్నేహంగా ఉండే మంచి వ్యక్తి అని జగనన్న భాస్కర్ రెడ్డిని ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పంపడం జరిగిందని అలాగే కనిగిరి వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ను గతంలో నాకు వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరుగుతున్నవని కుల మత ప్రాంతాలకతీతంగా జగనన్న పాలన సాగించారని రానున్న ఎన్నికల్లో అందరం పార్టీ కోసం కష్టపడి జగనన్నను మరలా ముఖ్యమంత్రి చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు.

టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయి

కనిగిరి వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలు ఆగిపోతాయని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలన్నీ కుల మత వర్గ విభేదం లేకుండా ప్రజలకు చేరాలంటే జగనన్న నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయితే సంక్షేమ పథకాలు అన్నీ కొనసాగుతాయని మండల ప్రజలందరూ తనను ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వైఎస్సార్సీపీ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒంగోలు పార్లమెంట్ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి లక్ష్మీకాంతం ఎంపీపీ జఫన్యా మండల కన్వీనర్ బుర్ర రెడ్డి ఓకే రెడ్డి సింగిల్ విండో ఛైర్మన్ జయరామిరెడ్డి జెసిఎస్ కన్వీనర్ శీలం సుదర్శన్ యూత్ అధ్యక్షులు మేకల మాల్యాద్రి సేవాదళ్ అధ్యక్షులు మూల రాజశేఖర్ రెడ్డి మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గెలిపించండి..అభివృద్ధి చేస్తా

కొండపి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి శ్రీపతి సతీష్

విశాలాంధ్ర-ఒంగోలు : తనను గెలిపిస్తే కొండపి అసెంబ్లీ నియోజక వర్గ ప్రజలకు అభివృద్ధి రుచి చూపిస్తానని కొండపి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీపతి సతీష్ అన్నారు. ఒంగోలులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సతీష్ మాట్లాడుతూ దేశ వ్యాపితంగా కాంగ్రెస్ పార్టీ ఈ సారి యువతకు ఎక్కువ అవకాశాలు ఇచ్చిందన్నారు. అందులో భాగంగానే తన తండ్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం స్థానంలో తనకు అవకాశం కల్పించా రన్నారు. తనపై నమ్మకం పెట్టిన పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి నమ్మకాన్ని వమ్ము కానివ్వనన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో ఇందిరాగాంధీ అభయ హస్తం ప్రతి స్త్రీకి ప్రతి నెల ఒకటో తారీఖున రూ.5వేలు అర్హులైన ప్రతి మహిళకు వారి బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగు తుందన్నారు. కాంగ్రెస్ నేతలు శ్రీపతి ప్రకాశం 47 సంవత్సరాల సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడినందుకు దుశ్శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్లెస్ బన్నీ,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొండెపి నియోజకవర్గ కీలక నేత ఎస్కే రసూల్ పాల్గొన్నారు.

తాడి నాసరయ్య సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : సీపీఐ నాయకులు తాడి నాసరయ్య కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం యర్రగొండ పాలెంలో తాడి నాసరయ్య 12 వర్ధంతి సభ నిర్వహిం చారు. తాడి నాసరయ్య స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ నాశరయ్య జీవితం ఆదర్శవంతమైన జీవితం అని ఆయన బ్రతికున్నంత వరకు చివరి శ్వాసకు వరకు కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, ఈ ప్రాంతంలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం, వ్యవసాయ కార్మికుల సమస్యల కోసం, నిరంతరం పోరాటం చేశారని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న మౌలిక సమస్యల పరిష్కరించి పూల సుబ్బయ్య ప్రాజెక్టును పూర్తిచేస్తే నాసరయ్య కు నిజమైన నివాళులర్పించడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం, డిఎచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు తిరుమలయ్య, సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విజనరీ కలిగిన నాయకుడు చంద్రబాబు

బాపట్ల టీడీపీ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర - వేమూరు : రాష్ట్ర అభివృద్ధికి భావితరాల భవిష్యత్ బాగుండాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలని అందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని బాపట్ల టీడీపీ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. మాజీమంత్రి వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆనంద్ బాబు పరిచయం చేశారు. సభలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఐపీఎస్ అధికారిగా తను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పనిచేశానన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాష్ట్ర అభివృద్ధి కోసం ఉపయోగపడే పనులు చేశానని గుర్తుచేశారు. ఒక విజనరీ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రణాళిక రూపొందించాలన్నారు. పార్టీ నాయకులు వీటిని దృష్టిలో ఉంచుకుని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆనందబాబును ఎంపీగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అందుకోసం పార్టీ కార్యకర్తలు ఈ 40 రోజులు కష్టపడి పని చేయాలని గుర్తుచేశారు. మాజీ మంత్రి నక్కాఆనంద్ బాబు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నియమితులు కావడం ఎంతో ఆనందదయకమన్నారు. చంద్రబాబు నాయుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకున్న అన్ని ఆలోచించి రాష్ట్ర ప్రయోజనాలతో ముందు కెళతారని అదే రీతిలో బాపట్ల ఎంపీ అభ్యర్థిగా కృష్ణ ప్రసాద్ నియమించినట్లు గుర్తుచేశారు. రాబోయే ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు షెడ్యూల్ ప్రకారంగా ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాబోయే రెండు మూడు రోజుల్లో మండలాల వారిగా బీసీ సదస్సులు నిర్వహించాల్సి ఉంటుందని వాటిని సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు కార్యకర్తలు రాబోయే 40 రోజులు కష్టపడి పని చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రేపటి నుంచి తాను తిరగబోయే ప్రచార కార్యక్రమాలు కూడా షెడ్యూల్ ముందుగానే తెలియజేయడం జరుగుతుందని ఆ ప్రకారంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు జొన్నగడ్డ విజయబాబు, తూనుగుంట్ల సాయిబాబా, మైనేని మురళీకృష్ణ,జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్,డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, దండే సుబ్బారావు, ఎల్లారెడ్డి,వాక శేషుబాబు, ఎలవర్తి బ్రహ్మానందం, షేక్ అనీఫ్, వేల్పుల రవి, దొప్పలపూడి సుధాకర్, అమ్మిశెట్టి కిషోర్ వివిధ స్థాయిలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - చీరాల : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని,పర్యావరణహిత జీవనంతో ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని బాపట్ల జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి,ఆంధ్ర రత్న పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు అన్నారు. గురువారం ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో పర్యావరణ హిత జీవనశైలిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకునేలా గ్రామస్థాయి నుండి విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పర్యావరణహితానికి సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, వాటి స్థానంలో గుడ్డ సంచులు వినియోగించాలని,నీటిని సంరక్షించే వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు. వర్షపు నీరు ఆదా చేయడం, నీటిని వృథా చేయకూడదని,విద్యుత్ పొదుపుకు సిఎల్ ఎఫ్,ఎల్ఈడి బల్బులు వినియోగించాలని,పారిశుధ్య నిర్వహణ,తడి, పొడిచెత్త వేరు చేసి ఇవ్వడం,పరిసరాల పరిశుభ్రత,స్వచ్ఛ వాయువుల కోసం ఎక్కువ చెట్లు నాటడంతో పర్యావరణాన్ని పరిరక్షించగలుగుతామన్నారు. అనంతరం విద్యార్థులకి పర్యావరణాన్ని కాపాడండి-భూమిని రక్షించండి అనే అంశం పై చిత్రలేఖనం,వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాల్మన్ రాజు,రాజేంద్ర ప్రసాద్,జి. బాలశంకరరావు, తలమళ్ళ చంద్రశేఖం పాల్గొన్నారు.

పార్టీ పెద్దలు పునరాలోచించాలి : పుష్పరాజు

విశాలాంధ్ర - చీరాల : పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉండి పార్టీ జెండాను భుజాన వేసుకుని మోసిన తనలాంటి వారిని కాదని చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్‌ను ఎవరో బయట వ్యక్తులకు కేటాయించటం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి పుష్పరాజు అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ ఒంటరిగా ఉన్న సమయంలో జన సమీకరణ చేసి మాజీ మంత్రి జేడీ శీలం,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజి బాబు చీరాల నియోజకవర్గంలో ఉన్న అనేక మంది కాంగ్రెస్ నాయకులను ఏకతాటిపై తీసుకువచ్చి పార్టీ ని పటిష్టపరిచామన్నారు. అలాంటిది ఈ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే టికెట్ పార్టీని నమ్ముకుని పనిచేసిన వారికి కాకుండా నియోజకవర్గ ప్రజలకు తెలియని బయట వ్యక్తులను తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై పార్టీ పెద్దలు పునరాలోచన చేసి తమకు న్యాయం చేయాలని అంబటి పుష్పరాజు కోరారు. ఈ కార్యక్రమంలో వి.వరప్రసాద్,కే. ధర్మేంద్ర రెడ్డి,కే.ఆనంద్,షేక్ జిలాని, ఐ.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

తండ్రీతనయుల విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలో తెదేపా, భాజపా, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య, ఆయన తనయులు ఎం.గౌరీ అమర్‌నాథ్,ఎం.మహేంద్ర నాథ్‌లు మూడు పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని కావూరివారిపాలెం పంచాయితీ పాలిబోయినవారిపాలెం గ్రామస్తులు ఇరవై ఐదు కుటుంబాల వారు కోట బుచ్చిరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా కార్యాలయంలో కొండయ్యను కలిసి మద్దతు ప్రకటించారు. పట్టణంలోని ఇరవై ఒకటవ వార్డులో ఉన్న శ్రీరాముని ఆలయంలో కొండయ్య ప్రత్యేక పూజలు చేసి మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో కొండయ్య,ఆయన తనయులు స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ తెదేపా మినీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బీసీ డిక్లరేషన్ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెదేపా,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొండయ్యను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

టీడీపీలో చేరిన యద్దనపూడి సర్పంచ్

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలో తెలుగుదేశం పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది. తెదేపాలో చేరేందుకు వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. తాజాగా యద్దనపూడి సర్పంచ్ వలేరు రేణుక బాలకోటేశ్వ రరావుల ఆధ్వర్యంలో 20 కుటుంబాలు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గొట్టిపాటి తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వార్డు మెంబర్ కొమ్మలపాటి విజయరాని,వల్లెపు వెంకటరావు, తన్నీరు అంకమ్మ, కవల అక్కమ్మ, కవల రామారావు,వలేరు నరసింహారావు తదితరులు ఉన్నారు. వారిని ఎమ్మెల్యే రవికుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ చేసిన అరాచకాలు దౌర్జన్యాలు దుర్మార్గాలు నచ్చక రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని తెలుసుకొని తెలుగుదేశంలోకి వచ్చిన చేరుతున్నారని,రాష్ట్రంలో వైసీపీ ఖాళీ అవుతుందన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గద్దం ఆంజ నేయులు, గొట్టిపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన పురుగు మందుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రంలో కొన్ని పురుగు మందుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు అయితే తనిఖీకి సహకరించని 11 దుకాణాలను తాత్కాలికంగా బుదవారం సీజ్ చేయడం జరిగింది. నిన్నటి రోజున వ్యవసాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు మండలంలో ఏ డీ ఏ మద్దిలేటి, ఏ ఓ సురేష్ రెడ్డి, ఇంచార్జీ ఏ ఓ జవహర్ లాల్ నాయక్, దాడులు నిర్వహించారు. సీజ్ చేసిన పురుగు మందుల దుకానాలను ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక బృందం సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో శ్రీ రామ ట్రేడర్స్ నుండి 46 550 రూపాయల పురుగు మందులు, వెంకట ఖదంబిని ట్రేడర్ నుండి 18950 రూపాయల పురుగు మందులు14000 రూపాయల పురుగు మందులు,లక్ష్మి చెన్నకేశవ ట్రేడర్,బాల త్రిపుర సుందరి దేవి ట్రేడర్ నుండి24900 రూపాయల పురుగు మందులు శివ లక్ష్మి ట్రేడర్ నుండి ఏటువంటి పురుగు మందులు సీజ్ చేయలేదు. వెంకట సుబ్రమణ్యం ట్రేడర్ నుండి 57150 రూపాయల పురుగు మందులు. లక్ష్మి వెంకట శ్రీనివాస్ ట్రేడర్ నుండి 16092 రూపాయల పురుగు మందులు. వెంకట్ ధరణీ ట్రేడర్ నుండి 40326 రూపాయల పురుగు మందులను, కిసాన్ అగ్రి మాల్ నుండి1208 రూపాయల పురుగు మందులను.,శ్రీనివాస్ యేజన్సీస్ నుండి 53900 రూపాయల పురుగు మందులను తాత్కాలికంగా సీజ్ చేయడం జరిగింది. సరైన పత్రాలు సమర్పిస్తే వాటికి మరల అమ్మకాలు జరిపేందుకు అనుమతులు ఇస్తామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలి పారు. జిల్లాలోని పలువురు మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వెంకటేశ్వరమ్మ

విశాలాంధ్ర - బాపట్ల : 34వ వార్డుకు చెందిన వైస్సార్సీపీ నాయకురాలు వారి వెంకటేశ్వరమ్మ గురువారం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నారా చంద్రబాబునాయుడు విజనరీ కలిగిన నాయకుడని చంద్రబాబును గెలిపించు కునేందుకు కృషి చేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ జిట్టా ప్రమీల రాణి, తెలుగుదేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు,అల్లం గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రంగస్థలం గాయకుడు, నటుడు కోటేశ్వరరావు మృతి

విశాలాంధ్ర-ఒంగోలు : రజక జాతి ముద్దుబిడ్డ రాష్ట్రస్థాయి రంగస్థలం గాయకుడు నటుడు అభినవ హరిచంద్రుడు కె.వి కోటేశ్వరరావు అలియాస్ మోపాడు కోటేశ్వరరావు (73) ఈనెల 3వ తేదీ రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన ఆకాల మరణాన్ని ఆయన బంధుమిత్రులు కళాభిమానులు కళాపోషకులు జీర్ణించుకోలేక శోకసముద్రంలో మునిగిపోయారు. ఈయన మృతి పట్ల రజక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రజక జాతితో పాటు కళారంగానికి తీవ్ర నష్టం కలిగిందన్నారు. కందుకూరు మండలంలోని పలుకూరు గ్రామంలో కల్లగుంట వేమయ్య పేరమ్మ దంపతులకు జన్మించిన ఈయన 45 ఏళ్ల కిందట నాటకరంగ ప్రవేశం చేశారు. నాటక రంగంలో వేల ప్రదర్శనలు చేసి తన అభినయంతో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. కొన్ని వేల ప్రదర్శనలలో పాల్గొని ప్రజలను అలరించారు. సత్య హరిచంద్ర శ్రీకృష్ణ రాయబారం, గయోపాఖ్యానం తదితర నాటకాలలో పాల్గొని ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. ప్రజల, ప్రభుత్వాల మన్ననలను కూడా పొందగలిగారు. సినీ నటుడు అల్లు రామలింగయ్య, మురళీమోహన్ తదితరులచే అతిథి సత్కారం పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టీవీ నాటక రంగాభివృద్ధి సంస్థచే తెలుగు నాటక రంగానికి అత్యంత సేవలు అందించినందుకు గాను ఈయనకు కందుకూరి విశిష్ట పురస్కారం అవార్డును ప్రకటించారు. ఈ మేరకు ఆ సంస్థ చైర్మన్ ముఖేష్ కుమార్ మీనా ఐఏఎస్ 2017 నరసరావుపేటలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. కళాకారుల పింఛను మంజూరు చేశారు. సింహ తలాట అవార్డును అందజేశారు. గానానికి మారు పేరు అయిన కె.వి కోటేశ్వరరావును కందుకూరుకు చెందిన సాహిత్య జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ 2022లో ఘనంగా సత్కరించింది. ఈయనకు భార్య ముగ్గురు కుమారులు కుమార్తె ఉన్నారు.

కోటా అంతిమయాత్రలో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : వైసిపి సీనియర్ నాయకులు,వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కోట నరసింహులు (68) గుండెపోటుతో బుధవారం సాయంత్రం మృతి చెందిన సంఘటన విధితమే. ఈయన పార్థివ దేహానికి గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేహాన్ని పార్థివ దేహన్న ఆయన అంత్యక్రియలు గురువారం సాయంత్రం స్వగ్రామం మండలంలోని తిమ్మాపురంలో బంధుమిత్రులు, రాజకీయ నాయకులు,శ్రేయోభిలాషులు సమక్షంలో అంత్యక్రియ నిర్వహించారు.

చెక్ పోస్ట్, పోలింగ్ కేంద్రాలు సందర్శించిన ఎన్నికల అధికారి శ్రీలేఖ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలో మేడపి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్, త్రిపురాంతకం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి ఎన్నిక నిర్వహణ అధికారి శ్రీలేఖ సందర్శించారు. చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ ఏర్పాటు చేసిన సమయం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన విధుల వివరాలను, ఇప్పటివరకు సీజ్ చేసిన నగదు వస్తువుల వివరాలు తనకు నివేదిక పంపాలని సూచించారు. వాహనాలు అన్ని తప్పక తనిఖీ చేయాలని సూచించారు. సాధారణ ప్రజలను, మహిళలను ఇబ్బందులకు గురి చేయకుండా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం త్రిపురాంతకం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో వున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దర్ రామ కృష్ణ శివ ప్రసాద్, యస్ ఐ సాంబ శివయ్య, ఆర్ ఐ ముకుంద హరి, యస్ యస్ పి ఎ ఈ నీలిమ, వి ఆర్ ఓ శివలింగయ్య సచివాలయం ఉద్యోగులు వున్నారు.

ప్రపంచ శాంతికి చిహ్నం ఇస్లాం

ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి

విశాలాంధ్ర-పామూరు : ప్రపంచ శాంతికి చిహ్నం ఇస్లామని ఒంగోలు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక ఇరువురు రోడ్డులో గల ప్రత్యేక శిబిరంలో వేలాదిమంది హిందూ ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నా మన్నారు. వైసిపి కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నామన్నారు. ఆదరించి ఆశీర్వదించండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పట్టిస్తామన్నారు. కార్యక్రమంలో కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ, మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణరెడ్డి, పిడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి (బన్నీ), మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

పార్టీలోకి ఆహ్వానించిన ముత్తుముల



విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని పలు గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు,కార్యకర్తలు స్థానిక సంధ్యాల రోడ్డులో గల చేతిరాల కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి భారీ ఎత్తున వైసీపీ పార్టీని వీడి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని తంబళ్లపల్లి గ్రామపంచాయతీలోని తంబళ్లపల్లి, త్రిపురాపురం గ్రామాల నుంచి 230 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరారు. గ్రామపంచాయతీ చెందిన మాజీ సర్పంచులు వైజా రమణమ్మ,గుమ్మల రమణయ్య వైసిపి నాయకులు వైజా కృష్ణారెడ్డి,కటారు రాజకృష్ణ యాదవ్, గుమ్మల రమణయ్య,మరో ఇద్దరు వార్డు మెంబర్లు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన మండల వైసీపీ ఉపాధ్యక్షులు, సచివాలయ కన్వీనర్ మర్రిబోయిన చంద్రశేఖర్ యాదవ్, చెన్నబోయిన శ్రీనివాసులు, జాయింట్ ఫార్మింగ్ సొసైటీ అధ్యక్షులు కొమ్మునూరి దానం ఆధ్వర్యంలో 300 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అదే విధంగా రాజుపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన 30 వైసిపి కుటుంబాలు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థంపుచుకున్నారు.

జిల్లా ఎస్పీగా గరుడ్ సుమిత్ సునీల్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా డాక్టర్ గరుడ్ సుమిత్ సునీల్‌ను ఎన్నికల కమిషన్(ఈసీ) నియమించింది. అంతకుముందు ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడినందుకు అప్పటి పరమేశ్వర్‌రెడ్డిని బదిలీ చేస్తూ ఈసీ ఉత్తర్వులు ఇవ్వడంతో ఆయన స్థానంలో తాజాగా డాక్టర్ గరుడ్ నియమితులయ్యారు. 2015 బ్యాచ్‌కు చెందిన డా.గరుడ్ ఎంబీబీఎస్ పూర్తి చేసి సివిల్స్‌లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. అంతేకాకుండా ట్రెనింగ్‌లో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ట్రైనీ ఐపీఎస్‌గా గరుడ్ పనిచేశారు. అనంతరం గ్రేహౌండ్స్ అసల్ట్ కమాండర్గా, విశాఖ రేంజ్ పరిధిలో నర్సీపట్నం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్ఈబీ ఏఎస్పీగా ఓఎస్డీగా, శ్రీకాకుళం ఏఎస్పీగా, కాకినాడ ఏపీఎస్పీ మూడవ బెటాలియన్ కమాండెంట్, విశాఖపట్నం డీసీపీ-1, ఎసైబీ ఎస్పీగా పనిచేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ట్రైనీ ఎస్పీగా చేసిన అనుభవం ఎన్నికల నిర్వహణలో ఆయనకు కలిసిరానుంది.

నేడు ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నేడు శుక్రవారం ఓల్డ్ పెట్రోల్ బంకు ఎదురుగా వున్న స్థలంలో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ మ్మెల్యే కదిరి బాబురావు, రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణరెడ్డిలు పాల్గొంటారని, కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి కోరారు.

పోలీసులపై ప్రజలలో సన్నగిల్లుతున్న నమ్మకం

విశాలాంధ్ర-టంగుటూరు :

ప్రజలకు రక్షణ కల్పిస్తూ మేమున్నాము అంటూ భరోసా కల్పించవలసిన పోలీసులు వ్యవస్థపై, ప్రజలకు నానాటికి నమ్మకం సన్నగిల్లుతుంది. పోలీసు ఉన్నతాధికారులు ఫ్రెండ్లీ పోలీసింగ్ అని ఎంత మొరపెట్టుకుంటున్న కిందిస్థాయి సిబ్బంది దానిని ఆచరణలో పెట్టలేకపోతున్నారు. పోలీస్ స్టేషన్లలో అవినీతిని అరికట్టడానికి సీసీ కెమెరాలు సైతం సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పరిచారు అయినప్పటికీ అవినీతి అంతమొందించలేకపోతున్నారు. ప్రజలు సమస్యలతోటి స్టేషన్లకు వెళ్లాలంటే లంచాలు సమర్పించుకోలేక బెంబేలెత్తుతున్నారు, సామాన్యులైతే స్టేషన్కు వెళ్లాలంటే ఇక వాళ్ల పరిస్థితి చెప్పనక్కరలేదు. సమాజంలో గౌరవం, హోదా, ప్రతిష్టలు ఉన్నవారు స్టేషనులకు వెళ్లి ముడుపులు సమర్పించుకుంటున్నప్పటికీ మర్యాద దక్కకపోవడమే గాక పరుష పదజాలంతో దూషణలకు గురి అవుతున్నారు. వారి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలగడంతో సదరు పోలీసుల తీరుపై మనోవేదనకు గురై అవినీతి నిరోధక శాఖను ఆశ్రయిస్తున్న సంఘటనలు కోకొల్లలుగా

చోటు చేసుకుంటున్నాయి. మంగళవారం టంగుటూరు ఎస్సై అవినీతి నిరోధక శాఖ రెడ్ హ్యాండెడ్ గా లంచం తీసుకుంటూ ఉండగా పట్టుబడ్డాడు, ఆయన పరుష పదజాలమే దీనికి కారణమని టంగుటూరులో ప్రతి నోటా చెప్పుకుంటున్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టరు పైసలు వచ్చే వాటిపైనే దృష్టి

పోలీసు ఉన్నతాధికారులు ఫ్రెండ్లీ పోలీసింగ్ విజిబుల్ పోలీసింగ్ అని ప్రజలకు చేరువవడానికి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ఎక్కడ వాటిని అమలు పరచడం లేదు. స్థానిక టంగుటూరు లోని ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య ట్రాఫిక్. రద్దీ సమయాలలో సైతం ఒక్క పోలీసు కూడా ట్రాఫిక్ లో కనిపించరు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నప్పటికీ కన్నెత్తి చూడరు. టంగుటూరికి ఉన్న పాత జాతీయ రహదారికి రెండు వైపులా ప్రభుత్వ మద్యం దుకాణాలు వెలిశాయి, ఆ చుట్టుపక్కల ఆ పరిసరాలలో మందుబాబులు మద్యం సేవిస్తూ ప్రజలకు నానా ఇబ్బందులు కలిగిస్తున్నప్పటికీ పోలీసులు ఎక్కడా కనిపించరు. పైసలు వచ్చే పనులకు అయితే పోలీసులు వస్తారు కానీ ఇలాంటి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన విషయాల మీద దృష్టి పెట్టరని ప్రజలు విమర్శిస్తున్నారు.

ఆ స్టేషన్లో అన్నీ తానై

టంగుటూరు పోలీస్ స్టేషన్లో అవినీతి కేసులో ఎస్సై అరెస్టు అయిన విషయం చర్చ నియాంసమైంది. ఎస్సై కు మధ్యవర్తిత్వం చేస్తున్న వ్యక్తి డిపార్టెంటుకు సంబంధించిన వ్యక్తేనని ప్రజలలో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. బాధితుల నుండి బేరసారాలు కొనసాగించి ముడుపులను ఎస్ఐలకు అందజేయడంలో అన్నీ తానై చూసుకుంటాడని చెప్పుకుంటున్నారు.

మనసున్న నేత జగనన్న

ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అవసరాలకు అనుగుణంగా పని చేసే మనసున్న నేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని వై చెర్లోపల్లి, చిలక చర్ల, నందిగూడెం, ఎడవల్లి గ్రామాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా తాటిపర్తి చంద్రశేఖర్‌కు మహిళలు వైసీపీ నాయకులు, పూలమాలలతో బాంబులు పేల్చుకుంటూ ఘనంగా సన్మానం పలికారు. అనంతరం గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అవసరమైన అన్ని వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పరిపాలన తీసుకువచ్చి జవాబు దారితనాన్ని పెంచిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎర్రగొండపాలెం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో, ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కు, మంగళ వాయిద్యాలతో, పూలమాలలతో, టపాసులు పేలుస్తూ, పులు సల్లుతూ ఆరతులు పడుతూ మహిళలు స్వాగతం పలికారు. అనంతరం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారం చేశారని తెలిపారు. గతంలో పార్టీలు రాజకీయం మాత్రమే చేశారని, ప్రజల్ని పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అయిన తర్వాత నిత్యం ప్రజల మధ్యలో, నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, రైతు భరోసా కేంద్రాలు, తమ గ్రామంలోని ఉన్నాయని తెలియజేశారు. తను ఎల్లప్పుడూ ప్రజల మధ్యలోనే ఉంటాననీ, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని హామి ఇచ్చారు. గడపగడపకు తిరుగుతూ ఎంపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డికి ఒక ఓటు, ఎమ్మెల్యేకు ఒక ఓటు, ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, ఎంపీపీ భర్త, బీసీ సంఘం నాయకుడు గుమ్మా పద్మజ యల్లేష్, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు షేక్ అబ్దుల్ మజీద్, సింగిల్ విండోఅధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు కమిషనర్‌కు ఏఐటీయూసీ వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగర సంస్థలో పని చేస్తున్న పర్మినెంట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మిక సమస్యలు పరిష్కారం కోరుతూ నగరపాలక సంస్థ కమిషనర్‌ని కలిసి ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పివిఆర్ చౌదరి, కుమ్మరి సాల్మన్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి లంకోజనపల్లి రోడ్‌లోని నీలిశెట్టి మురళీ, అరేటి నాగరాజు ఆధ్వర్యంలో 40 కుటుంబాలు టీ.డి.పి నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వైసీపీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మత అంజిరెడ్డి, పాశం జయసింహ తదితరులు పాల్గొన్నారు.

12న ఈ.వీ.ఎం.ల ర్యాండమైజేషన్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఈ నెల 12వ తేదీన ఈ.వీ.ఎం.ల ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభిస్తామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. గురువారం స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం.గోదామును ఆయన సందర్శించి ఈ దిశగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. ముందుగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లు, ఆ తర్వాత రోజున అసెంబ్లీ నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీ.వీ.ప్యాట్లను పంపాలని అధికారులను ఆదేశించారు. దీనికోసం వీటిని వేరు చేసే ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డ్ చేయాలని, నియోజకవర్గాల వారీగా వీటి కేటాయింపునకు సంబంధించిన వివరాలను అప్పటికప్పుడే ఈ.వీ.ఎం.ల మేనేజ్మెంట్ సిస్టం (ఈ.ఎం.ఎస్) అప్లికేషన్‌లో నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట డి.ఆర్.ఓ. శ్రీమతి.ఆర్. శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు ఇతర అధికారులు ఉన్నారు.

వైసీపీ నాయకుడు బొల్లం సుబ్బారెడ్డికి నివాళులర్పించిన ఉడుముల

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని కొత్తపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొల్లం సుబ్బారెడ్డి భౌతికాయానికి గురువారం కంభం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి మామ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ వేగినాటి ఓసూరా రెడ్డి లు నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సాను భూతిని తెలియజేశారు. వారి వెంట వైసీపీ నాయకులు బండి చెన్నారెడ్డి, వెన్నా భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అన్నార్తులకు అన్నదానం

విశాలాంధ్ర-ఒంగోలు : సమాజంలో సాటి వారికి సహాయపడే మానవీయత విలసిల్లిన నాడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ అన్నారు. గురువారం ప్రముఖ సంఘ సేవకురాలు వడ్డెంపూడి సుజాత జన్మదినోత్సవం సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివం శరణాలయం వద్ద పేదలకు వృద్ధులకు అనాధలకు అన్నదానం నిర్వహించారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావుమాట్లాడుతూ పుట్టిన రోజున ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ చేయడం ఆదర్శనీయమన్నారు. ఆకలి గొన్నవారికి పట్టెడన్నం పెట్టి వారి కళ్ళల్లో ఆనందం చూడటం ఎనలేని సంతోషాన్ని కలిగిస్తోందని, సమాజంలో ప్రతి ఒక్కరూ సేవే పరమావధిగా జీవించాలని పిలుపునిచ్చారు.

జి.ఎస్.ఆర్ నూతన వెంచర్ ప్రారంభం

హాజరైన జబర్దస్త్ నటులు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : జి.ఎస్.ఆర్ బిల్డర్స్,గుండ్రెడ్డి శివ టౌన్ షిప్ సంయుక్తంగా నిర్వహిస్తున్న నూతన వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బుల్లి తెర నటులుతో కలసి జిఎస్ఆర్ బిల్డర్స్ అధినేత గుండ్రెడ్డి శివ బ్రోచర్‌ని ఆవిష్కరించారు.బాపట్ల రూరల్ పరిధిలోని ముత్తాయిపాలెం గ్రామంలో 30 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్‌ని ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా గుండ్రెడ్డి శివ మాట్లాడుతూ ఇప్పటికే 30 వెంచర్లు దిగ్విజయంగా పూర్తి చేసి 31వ వెంచర్ ప్రారంభిస్తున్నా మన్నారు.గుండ్రెడ్డి శివ టౌన్ షిప్ ప్రజలు అందరికి సౌలభ్యంగా ఉండే విధంగా జిల్లాలో మొట్టమొదటిసారిగా 30ఎకరాల విస్తీర్ణంలో అన్ని హంగులతో ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రధాన రవాణా మార్గాలకి అన్నింటికీ అణువుగా ఉండే ప్రదేశంలో నిర్మించామన్నారు.కేవలం 5 కి.మీ దూరంలో ఉన్న సూర్యలంక బీచ్ ఇక్కడ నివసించే మనోజ్ఞతను పెంచుతుందన్నారు. విద్యా సంస్థల మధ్య ఉండడం వల్ల ఇది ఏ ఇతర వాటిలా కాకుండా ఒక ప్రత్యేక ఎంపికగా మారుతుందన్నారు.ఈ ప్రాజెక్ట్ 3.2 కి.మీ దూరంలో బస్ స్టేషన్,3.4 కి.మీ రైల్వే స్టేషన్,బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల నుండి 4.2 కి.మీ,బాపట్ల నగర వనం నుండి 2.0 కి.మీ దూరంలో ఉన్నాయన్నారు. అత్యాధునిక హంగులతో,సకల సౌకర్యాలతో బేబీ పూల్‌తో పాటు స్విమ్మింగ్ పూల్, వ్యాయామశాల, యోగా, ఏరోబిక్స్,డ్యాన్స్ స్టూడియో,మల్టీపర్పస్ హాల్, ఇండోర్ గేమ్‌లు,టేబుల్ టెన్నిస్,సెలూన్, ప్లే గ్రౌండ్, వాకింగ్ ట్రాక్,మెడిటేషన్, బ్యాడ్మింటన్ కోర్టులు, అతి సుందరంగా అతి త్వరలో తదితర వసతులు అందు బాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ యాంకర్ నల్లమోతు దీప్తి, బుల్లితెర టీవీ నటులు బుల్లెట్ భాస్కర్, సుధాకర్, నరేష్, జీతేంద్ర, పైమా, సింధూర,శిరీష, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

- రూ.11,000 టోకెన్ మొత్తంతో బుకింగ్‌లు
- మే 2024 నుండి డెలివరీలు

విశాలాంధ్ర-ఒంగోలు : భారతదేశంలో తమ బలమైన, పూర్తి శ్రేణి వైవిధ్యమైన ఎస్‌యువి లైనప్‌కు డైనమిక్ జోడింపుగా ఈరోజు పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) విడుదల చేసింది. ఎస్‌యువి విభాగంలోకి కంపెనీ రీ-ఎంట్రీని గుర్తుచేస్తూ, పూర్తి సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు, సాంకేతికతలను కలిగి ఉంది. పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ 1.0లీటర్ల టర్బో, 1.2లీటర్ల పెట్రోల్ మరియు ఇ-సిఎన్‌జి ఎంపికలలో అందుబాటులో ఉంది. 1.0లీటర్ల టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లో అందుబాటులో ఉంది, తద్వారా పవర్ మరియు పెర్ఫార్మెన్స్ ప్రాధాన్యతలు రెండింటికీ ప్రాధాన్యత ఇచ్చే కస్టమర్లకు వైవిధ్యమైన ఎంపికను అందిస్తుంది. 1.2లీటర్ల పెట్రోల్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు ఇంటెలిజెంట్ గేర్ షిఫ్ట్ (ఐజిఎస్)లో వస్తుంది, 1.2ఇ-సిఐఎన్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌లో లభిస్తుంది. కార్య క్రమానికి హాజరైన టొయోటా కిర్లోస్కర్ మోటార్ యొక్క ఎండి, సీఈఓ, టొయోటా మోటార్ కార్పొరేషన్ రీజినల్ సీఈఓ మసకాజు యోషి మురా మాట్లాడుతూ " భారతీయ మార్కెట్ ఎల్లప్పుడూ మాకు చాలా ముఖ్యమైనది. మధ్యప్రాచ్యం, తూర్పు ఆసియా, ఓషియానియా ప్రాంతంకి కేంద్రంగా భారతీయ మార్కెట్ కీలకమైన పాత్రను పోషిస్తుంది. మార్కెట్‌లో మా వ్యాపార వ్యూహం స్థానికీకరణ యొక్క జాతీయ ప్రాధాన్యతలకు సహకారం అందించడం, అత్యంత నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని అభివృద్ధి చేయడం మరియు కార్బన్ లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టడం గా ఉంది. దీనితో పాటుగా , కస్టమర్ ఫస్ట్ కల్చర్ రాబోయే సంవత్సరాల్లో మా మార్కెట్ వ్యూహాన్ని నిర్వచించడం కొనసాగిస్తుంది" అని అన్నారు. సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ టికెఎం, లెక్సస్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ తదాషి అసజుమా మాట్లాడుతూ, "ఈరోజు మేము మా వైవిధ్యమైన వాహన శ్రేణికి అసాధారణమైన జోడింపుగా పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను జోడించాము. కొత్త ఆవిష్కరణ పై టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ, "పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ పవర్ ప్యాక్డ్ పనితీరు, అత్యుత్తమ శ్రేణి ఇంధన సామర్థ్యం అధునాతన ఫీచర్‌లతో పాటు రోల్ ఓవర్ మిటిగేషన్ సురక్షితమైన డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తాయి" అని అన్నారు.

మరొక్క అవకాశం కల్పించండి

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

విశాలాంధ్ర-ఒంగోలు : మరొక్క సారి ఎమ్మెల్యే అవకాశం కల్పిస్తే మిగిలిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఒంగోలు కార్పొరేషన్ పరిధి లోని స్థానిక 17వ డివిజన్ పెళ్లూరు గ్రామంలో మాజీ మంత్రివర్యులు మరియు ఒంగోలు శాసనసభ్యులైనా బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఇప్పటివరకు డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగాల్సిన పనుల గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలియజేస్తూ ఆ మిగిలిన పనులన్నీ పూర్తి చేయడానికి నాకు మరో అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా గౌరవనీయులు మన ముఖ్యమంత్రి వర్యులైన జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న నవరత్న పథకాల గురించి వివరిస్తూ ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మరల మన ఒంగోలు నియోజకవర్గానికి బాలినేని శ్రీనివాస రెడ్డిని శాసనసభ్యులుగా గెలుపొందించుకొని తద్వారా మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని ఎన్ను కోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు టౌన్ అధ్యక్షులు, మరియు స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు ,నాయకులు కార్యకర్తలు వాసన్న అభిమానులు పాల్గొన్నారు.

వర్మకు అడె వంశీ, షాలెం ఘన స్వాగతం

విశాలాంధ్ర - బాపట్ల : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని హాయ్యర్‌నగర్‌కు వచ్చిన వర్మకు బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అడె వంశీ, 32వ వార్డు పార్టీ ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెంరాజులు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. వర్మతో కలిసి తిరుగుతూ వార్డుల్లో ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థించారు. వంశీ, షాలెం ఆధ్వర్యంలో యువత నినాదాలు చేస్తూ వర్మకే మా మద్దత్తు వర్మ వెంటే మేము అంటూ ప్రచారంలో సాగారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ నెల 8వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో చేపట్టనున్న జగనన్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని వైయస్ఆర్ సిపి దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో గురువారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన దర్శి పట్టణ పరిధిలో గల శివాజీ నగర్ వద్ద మహిళలతో జగనన్న ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజెస్ రత్నం రాజు, జే సి ఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకిరామయ్య, వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, సర్పంచ్ ల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, ముళ్ళమూరు సొసైటీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు కందిమల్ల గీతాంజలి, వేముల పద్మావతి శ్రీనివాసరావు, గోపన బోయిన శ్రీనివాసరావు, పులి శ్రీనివాసరెడ్డి, చొప్పరపు వెంకటేశ్వర్లు, గోరంట్ల రాంబాబు, పసుపుగల్లు ఉపసర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, మేదమెట్ల కోదండ రామయ్య, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, గోరంట్ల నారాయణస్వామి, గూడాల లింగారెడ్డి, ఎంపీటీసీ తేలుకుట్ల బ్రహ్మం పాల్గొన్నారు.

వేగేశన ఎన్నికల ప్రచారం ప్రారంభం

- అడుగడుగున పూలతో స్వాగతం
- ఉత్సాహంగా పాల్గొంటున్న పార్టీ కేడర్

విశాలాంధ్ర - బాపట్ల : రెండు దశాబ్దాల తరువాత టీడీపీ జెండాను ఎగరవేయటమే లక్ష్యంగా టీడీపీ జనసేన,బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని భావన్నారాయణ స్వామి ఆలయంలో గురువారం సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుంచి నేరుగా బాపట్ల మండలం అప్పికట్ల గంగ అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీకాశీవిశ్వేశరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దైవాన్ని మొక్కుకున్నారు. అనంతరం సాయంతం పట్టణంలోని 34వ వార్డు దరివాదకొత్తపాలెం గ్రామం నుంచి ఓటు అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువత వేగేశన ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని స్వాగతం పలికారు. అదేవిధంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొని పూలు చల్లుతూ తమ మద్దత్తు మీకే అంటూ హారతులు పట్టి తిలకం దిద్దారు. వార్డులో ప్రచార రథంపై సాగుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్నానని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజల జీవన విధానాల్లో ఆర్థిక పురోగతి ఉంటుందని తప్పక చంద్రబాబును గెలిపించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ నాయకులు సలగల రాజశేఖర్, జనసేన సమన్వయకర్త నామన శ్రీమన్నారాయణ, కర్లపాలెం జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, పార్లమెంట్ మహిళా నాయకులు పల్లం సరోజిని, మాజీ ఎంపీపీ మానం విజేత, కాపూరి శ్రీనివాసరెడ్డి, రావిపూడి నాగమల్లేశ్వరావు, అల్లం గోపి, జిట్టా శ్రీను, అడె వంశీ, ఐనంపూడి షాలెంరాజు, గొలపల శ్రీను, నక్కల వెంకటస్వామి, ఏపూరి భూపతిరావు, గోర్లియానెట్, ఝాన్సీరాణి, రాణి, నజ్మా, హైమావతి, సుజాత తదితరులున్నారు.

పేదల అభివృద్ధికే జగనన్న సంక్షేమం

పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్రంలో పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైయస్సార్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెలిగండ్లలో ఇంచార్జ్ దద్దాల నారాయణ ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కు ఒంగోలు పార్లమెంటు వైసీపీ అభ్యర్థిగా నాకు సహకరించి మా విజయానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నాను అని తెలిపారు. జగనన్న నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయితే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వర్గ విభేదాలు వీడి ప్రతి ఒక్కరూ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ గెలుపుకు సహకరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సౌమ్యుడని ప్రజలందరితో స్నేహంగా ఉండే వ్యక్తి అని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా జగనన్న పంపించడం జరిగిందని ఆయనకు గతంలో కంటే అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించుకుందామని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, ఎన్నికల పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ప్రకాశం జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జడ్పిటిసిలు మడతల కస్తూరిరెడ్డి, ఓకే రెడ్డి, దంతులూరి ప్రకాశం, వెలిగండ్ల వైఎస్ఆర్ పార్టీ ముఖ్య నాయకులు ఎక్స్ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, మండలకన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాగూర్ యాదవ్, దేవ సహాయం, సచివాలయ కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, సర్పంచ్ లు తాతపూడి సురేష్ బాబు, శ్యామల కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, పాణ్యం మురళి, దాదా సోమయ్య, ఎలికా నారాయణ, ఆవుల నారాయణరెడ్డి, వైఎస్ఆర్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మహిళా సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయమని గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా 4వ రోజు మండలంలోని పెద్ద ఓబినేనిపల్లె గ్రామం నుండి ప్రారంభించి రెట్లపల్లె, చిన్న ఓబినేనిపల్లె, సలకలవీడు, కలగొట్ల, మల్లాపురం, నేకునాంబాద్, చింతలపాలెం గొట్లమిల్లు, చట్టిచెర్ల పూసలపాడు, పందిళ్ళపల్లి మోక్షగుండం, పెంచికలపాడు జేబికె పురం, సోమవారి పేట బేస్తవారిపేట గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. స్థానిక ప్రజలతో, గ్రామ పెద్దలతో, టిడిపి శ్రేణులతో సమావేశమై వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ తన పర్యటనను కొనసాగించారు. టీడీపీ, జనసే, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ లు, ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతున్న వారందరికీ ఒక్కొక్కరికి యేటా 15 వేల రూపాయలు అందించటం జరుగుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసుల రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.